హైదరాబాద్ వార్త

జాబ్ ఇప్పిస్తాం .. మేము గ్యారెంటీ ..!

-ఉద్యోగాల పేరుతో నిరుద్యోలకు కుచ్చుటోపి -ఉన్నతాధికారులు, ప్రభుత్వం పెద్దలు తెలుసంటూ వల

-నగరంలో పెరిగిపోతున్న వైట్‌కాలర్స్ దందా -మోసపోతున్న నిరుద్యోగ యువత

హైదరాబాద్,అక్టోబరు 2,ప్రభాతవార్త: మీకు సాఫ్ట్ వేర్ జాబ్ కావాలా...గవర ్నమెంట్ జాబ్‌కావాలా ఏదో మీరే డిసైడ్ చేసుకోండి. ప్రభుత్వమే మనది అందులోని అధికారులతా మనోళ్లే..కానీ కొంత డబ్బు చెల్లించాల్సి ఉంటుందంటూ నిరుద్యోగులకు ఆశచూపి వారి నుండి డబ్బు వసూలు చేసి ఆతర్వాత బోర్డు తిప్పేస్తున్న జాబ్‌కన్సల్టెన్సీలు ఒకవైపు...మీరు ఉన్నత చదువులకోసం అమెరికా వెళ్తారా.. లండన్ వెళ్తారా ..అక్కడ యూని వర్సిటీల్లో సీట్లు ఇప్పిస్తాం.. పాస్ పోర్ట్, వీసా ఇప్పించి మిమ్మల్ని అక్కడికి చేరుకునేదాక చూసుకుంటాం అంటూ డబ్బువసూలు చేసి బోర్డు తిప్పేసే సంస్థలు మరోవైపు.. ఈవిధం గా నిత్యం ఉద్యోగాల పేరుతో నిరుద్యోగు లను మోసం చేస్తున్న సంస్థలు నగరంలో వందలకొద్దీ ఉన్నాయి.. నిరుదో ్యగులు, మధ్యతరగతి కుటుంబికులను టార్గెట్ చేసి వారిని నమ్మిస్తూ అందినకాడికి దోచుకుని ఉడాయిస్తున్నారు. ఈరకమైన మోసాలు పాల్పడేవారు పెద్దపెద్ద రాజకీయ నాయకులు ,ప్రభుత్వశాఖల్లో పనిచేసే ఉన్నతాధికారులతో మంచి సంబంధాలు ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు.



గవర్నమెంట్ జాబ్ ఆశచూపి.. 8లక్షలు కాజేశారు

గవర్నరమెంట్ జాబ్ ఆశచూపి రూ.8లక్షలు కాజే శారు కేటుగాళ్లు ..ఈఘటన బుధవారం మేడి పల్లిలో చోటు చేసుకుంది. మేడిపల్లిలోని ఓంకార్ నగర్ కాలనీకి చెందిన ఒవ్యక్తి భార్యకు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారు ఐదుగురు కేటుగాళ్లు. హైదరాబాద్ వనస్థలిపురంకు చెందిన బూసి ప్రవీణ్‌సాయి, శాలిబండకు చెంది కిరణ్ కుమార్‌రెడ్డి, ఈసిఐఎల్‌కు చెందిన వంచ ్రప్రవీ ణ్‌రెడ్డి, వేణు ,సంజీవ్‌లు తమకు ప్రభుత్వ పెద్ద ల్లోని కొందరితో పరిచయాలు ఉన్నాయని నమ్మ బలికి బాధితుడి భార్యకు రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఇప్పిస్తామని నమ్మించి ప్రభు త్వం ఇచ్చినట్లుగా ఒక ఫేక్ అపా యింట్‌మెంట్ లెటర్ ఇచ్చారు. దాన్ని గవర్న మెంట్ అపాయింట్మెంట్ లెటర్‌గా చూపించి 8 లక్షలు వసూలు చేశారు. అది ఫేక్ అని తెలుసు కున్న బాధితుడు బుధవారం మేడిపెల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా..ే ఽసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు వారి వద్దనుంచి ఒక కారు, మూడు సెల్‌ఫోన్‌లు, ,గ్రీన్‌పెన్, కలర్‌ప్రింటర్ అపాయింట్‌మెంట్ ఆర్డర్ సీజ్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈకే సులో నిందితులు బాధితుడి స్నేహితులే కావడం విశేషం.

ఎలా ప్రవర్తిస్తారంటే..

ముందస్తు ప్రణాళికలో భాగంగా తమ వద్దకు వచ్చిన వారి అవసరాన్ని తెలుసుకుని మర్యాదగా మాట్లాడుతారు. వారికోసం సంబంధిత ఆఫీసర్ తో మాట్లాడుతున్నట్లు బిల్డప్ ఇస్తారు. చదువు అర్హత పత్రాలు తీసుకొని....జాబువచ్చాకనే డబ్బులు చెల్లించండి అంటారు. వారు చెప్పిన చోటుకి నిరుద్యోగులు రాగానే ముందుగా ఏర్పాటు చేసుకున్న మరో వ్యక్తితో కలిసి అక్కడి కారా ్యలయం నుండి కిందకు వస్తారు. మీకు ఉద్యో గం గ్యారెంటీ అని అతడి ద్వారా హామీ ఇప్పిస్తారు. అన్ని పత్రాలు ఇచ్చి వెళ్లండి మిగతా విషయాలు నేను చూసుకుంటామని తీసుకువ చ్చిన వ్యక్తితో చెబుతారు. అతను పోగానే ఉద్యోగం కోసం వచ్చిన వారితో బేరసారాలకు దిగి అడ్వా న్స్ రూపంలో కొంత తీసుకుంటారు. అత ర్వాత వారు ఉండే ప్రాంతాల నుండి ఖాళీచేసి వెళ్ళిపో తున్నారు. ఇటీవల నగరంలో ఇలాంటి సంఘట నలే ఎక్కువగా చోటుచేసుకుంటున్నా యి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు, కాంట్రాక్టు ఉద్యోగాలు పేరుతో సామాన్యులను అందినకాడకి దోచుకుంటున్నారు. ఇలాంటి వారిచేతుల్లో ఎక్కువగా మోసపోయేది అమాయకులు,పేద మధ్యతరగతి ప్రజలే కావడంతో చాలామంది పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కూడా ముం దుకు రావడం లేదు.

ఇలాంటి వాటిపై అవగాహన లేకపోవడం తో అమాయకులు దగాపడుతున్నారు.వారి మో సాలకు చెక్‌పెట్టాలంటే ఇలాంటి వారిపై ప్రజల్లో అవగాహణ కల్పించాలని పలువురు నిపుణులు తెలుపుతునా ్నరు.

మహాత్ముని సేవలు మరువలేనివి

-కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు

గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు

హైదరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: మన దేశానికి మహాత్మా గాంధీ చేసిన సేవలు మరువలేనివని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కొని యాడారు. బుధవారం గాంధీ జయంతి సంద ర్భంగా అంబర్‌పేటలోని గాంధీ విగ్రహానికి ఆయ న కాంగ్రెస్ నాయకులతో కలసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ సత్యం, సామరస్యం, సమానత్వం, సిద్ధాంతాల తోనే గాంధీజీ జీవితం నడిచిందని, ఆయన సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తా యని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, ఖైరతా బాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్, డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీధర్‌గౌడ్, నాయకులు వెంకటేష్‌గౌడ్, పులి జగన్, రామ్మోహన్, కిషోర్‌కుమార్, శ్రీమంతుగిరి పాల్గొన్నారు.

జాతిపిత గాంధీ ఆలోచన, మోదీ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లాలి

ఎంజీ రోడ్డులో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

బేగంపేట అక్టోబరు 2,ప్రభాతవార్త : జాతిపిత గాంధీ ఆలోచన,మోదీ సంకల్పాన్ని ముందుకు తీసికెళ్లాలని,కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు.బుధవారం గాంధీ జయంతి ని పురస్కరించుకొని సికింద్రాబాద్ ఎంజీ రోడ్డు లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్,ప్యారడైజ్,కళాసిగూడ పరిసర ప్రాంతాలలో రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్,మహంకాళీ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరరెడ్డి,కార్పోరేటర్లు కొంతం దీపిక,కేతినేని సరళ,అసెంబ్లీ కన్వీనర్ శ్రీశైలం,చీరె సత్యనారా యణ (శ్రీకాంత్), మేకల సారంగపాణి, పీ.ఎల్. శ్రీనివాస్,సందీప్‌వర్మ,డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్,బీజేపీ సీనియర్ నాయకులు నెమలి ఆనంద్(నందూ),మనోహర్,నరేష్,వజనాల దయానందరావు,అనంద్‌వ్యాస్,మనోజ్,మదన్,శ్రీ నివాస్,శ్రీధర్,శ్రీనివాస్‌యాదవ్,గోపి కిషన్, సతీ ష్,సంతోష్,యశ్వంత్ తదితరులతో కల్సి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భం గా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం మోదీ ప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టిందని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వాతంత్ర్య ఉ ద్యమ సమయంలో మహాత్మా గాంధీ స్వాతం త్ర్యం కోసం పోరాడిన సమయంలో పరిసరాల పరిశుభ్రత,స్వచ్ఛత విషయంలోనూ ప్రజలకు అవగాహన కల్పించినట్లు కిషన్ రెడ్డి తెలియ జేసారు.పరిసరాలను స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉం చుకోగలిగితే వారి ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతా యని ఆయన తెలియజేసారు.ఈ సందర్భంగా కేం ద్రమంత్రి జి.కిషన్ రెడ్డి పారిశుధ్య కార్మి కులను స న్మానించి వారికి ప్రశంసా పత్రాలను అందజేసారు.

బతుకమ్మ..బతుకమ్మ ఉయ్యాలో..

-తొలిరోజు ఘనంగా "ఎంగిలిపువ్వు బతుకమ్మ "వేడుకలు

-ఆడిపాడిన మహిళలు, యువతులు, చిన్నారులు

హైదరాబాద్, అక్టోబరు 2,ప్రభాతవార్త: భాగ్యనగరంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా బుధవారం తొలిరోజు ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను నగరంలోని బస్తీలు, కాలనీలు, కమ్యూనిటీ హాల్స్ వద్ద ఘనంగా నిర్వహించారు. నెక్లెస్‌రోడ్‌లో నిర్వ హించిన బతుకమ్మ వేడుకల్లో మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు పాల్గొన్నారు. రాష్ట్ర పర్యాటక ,సంస్కృతిక శాఖ , జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో ఉత్సవాల ఏర్పాట్లు చేశారు. మహిళలు, తంగేడు, జిల్లేడు, గునుడు, బంతి చామంతి ఇలా తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను తీసుకువచ్చి ఆటపాటలతో ఆలరించారు.

బోడుప్పల్ కేశవనగరలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు

హైదరాబాద్‌ను అంతర్జాతీయ మహానగరంగా తీర్చిదిద్దుతాం

-మంత్రి పొన్నం ప్రభాకర్

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్.

మెహిదీపట్నం,అక్టోబర్ 2, ప్రభాతవార్త : హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కట్టుబడి ఉం దని, నగరాభివృద్ధికి కోట్లాది నిధులను విడుదల చేసి అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీ.సీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ తెలిపారు. వాణిజ్య కార్యకలాపాలు నడిపించే ప్రతి భవనంలో సిల్డ్ ఛాంబర్స్ నిర్మించుకోవాలని కోరారు. జలమండలి ఆధ్వర్యంలో సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు మరియు ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మెహిదీపట్నం సరోజినిదేవి కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అను దీప్, నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుసేన్‌లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా, మురుగు నీటి నిర్వాహణ విభాగం నగరంలోనే కాకుండా ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్నటువంటి 190 గ్రామా లకు కూడా మంచినీటిని సరఫరా చేస్తుందన్నారు. మనం వాడిన ప్రతి మురుగు నీరు బయటకు రావడంతో భూగర్భ జలాలు కలుషితం అవుతు న్నాయన్నారు. ఈ మురుగు నీటిని సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ ద్వారా శుభ్రం చేసిన అనం తరం మూసీలోకి వదలడం జరుగుతుందని తెలి పారు. దాదాపు 22 లక్షల కుటుంబాలు నివసిస్తు న్న మహానగరంలో ప్రతినెల 40 వేలకుపైగా సీవ రేజ్ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిలో 90 శాతం వరకు సమస్యలను ఎప్పటి కప్పుడు జలమండలి పరిష్కరిస్తుందన్నారు. మురుగు నీరు, ఎస్టీపీల నిర్వాహణ కోసం ఏటా కోట్లది నిధులును ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. నగరంలో సుమారుగా ఐదున్నర లక్షల మ్యాన్‌హోల్స్ ఉన్నాయని, మురుగు నీటి విష యంలో భూగర్భంలో వేసిన పైపుల ద్వారా మురుగు నీటి ప్రవాహాన్ని కనిపెట్టడానికి ఏర్పాటు చేసిన ఈ మ్యాన్ హోల్స్‌లో ప్రజలు నిత్యం వాడే షాంపూ, పాల ప్యాకెట్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఆహా ర పదార్థాలు, బట్టలు, దిండ్లు పరుపులు పాలిథిన్ కవర్లు వేయరాదన్నారు. అదే విదంగా ప్రతి ఇంటి లోనూ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకో వాల ని సూచించారు.

కార్యక్రమంలో సరోజినిదేవి కంటి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి. మోదినీ, ఆర్ఎంఓ నజాఫీ బేగం డాక్టర్లు సిబ్బంది ఉన్నారు.

వయోవృద్ధులను కాపాడుకోవటం మన బాధ్యత

వయోధికుల దినోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: భవిష్యత్ తరాలకు మంచి మార్గదర్శకాలను అందించే వయోవృ ద్ధులను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. బుధవారం దోమలగూడలోని ఏ.వీ.కళాశాలలో 21వ వయోధికుల దినోత్సవం వేడుకలు లయన్స్ ఇంటర్‌నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ, డిస్ట్రిక్ట్ 320డి, గాంధీనగర్ సిటిజన్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, డాక్టర్ కే.లక్ష్మణ్, ప్రొఫెసర్ కోదండరాంలు హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వయోవృద్ధులను ప్రతి ఒక్కరూ గౌర వించాలని సూచించారు. వయోవృద్ధుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటూ, వేళకు మందులు వేసుకుని ఆరోగ్యాలు కాపాడుకోవాలని సూచిం చారు. ఏ వేడుకలలో నిర్వహించిన వివిధ పోటీల్లో వయోవృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వృద్ధులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్ర మంలో లయన్ సునీల్‌కుమార్, లయన్స్ ఇంటర్‌నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ, డిస్ట్రిక్ట్ 320 డి గవర్నర్లు కోటేశ్వరావు, నరేందర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ డే సెలబ్రేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ కే.సునీల్ కుమార్, సమన్వయకర్తలు లయన్ బి.సూర్యప్రకాష్, లయన్ డాక్టర్ జి.కే.రమన్, నర్సింహరాజు, లయన్ ప్రవీణ్ పాల్గొన్నారు.

మూసి నిర్వాసితులకు డబుల్‌బెడ్‌రూం,25వేల ఆర్థిక సాయం

-హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్, అక్టోబరు 2,ప్రభాతవార్త: మూసి నిర్వాసితులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీపికబురు అందించింది. నిర్వాసితులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లతోపాటు రూ.25,000 ఆర్థికసాయాన్ని అందింనున్నట్లు ప్రకటిం చింది. ఈమేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఓప్రకటన విడుదల చేశారు. కాగా ఇప్పటివకే మూసి నిర్వాసితులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లతోపాటు అన్నివిధాలుగా వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకువచ్చింది. నిర్వాసిత కుటుంబాల్లో విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించింది. అంగన్వాడీ నుంచి కాలేజీలకు వెళ్లే విద్యార్థుల వివరాలు సేకరిం చింది. నిర్వాసితుల ఇళ్లు సమీపంలోని బాధిత పిల్లలు, పాఠశాలలు, కాలేజీల్లో ప్రవేశా లు కల్పించేందుకు సన్నాహాలు చేపట్టింది. బాధితులను తరలించే విషయంలో బలవం తంగా కాకుండా వారని ఒప్పించి ,మరో ప్రాంతానికి తరలిస్తుంది. ఇందుకోసం ప్రభు త్వం 25టీంలను ఏర్పాటు చేసింది.

డిజె వినియోగంపై నిషేధం : సిపి సుధీర్ బాబు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 2 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ విని యోగంపై నిషేదం విధిస్తూ పోలీస్ కమీషనర్ సుధీకర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల నుంచి వచ్చే అధిక శబ్దాల వల్ల హృద్రోగులకు గుండెపోటు ఇతర హృద య సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండటంతో చిన్నపిల్లలకు శాస్వత వినికిడి సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్లు పశోధనలు తెలియజేస్తున్నాయని సీపీ తెలిపారు. మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణసంచా ఉపయోగించడాన్ని నిషేదిస్తూన్నట్లు వెల్లడించారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే బీఎన్ఎస్ 223, 280, 292,293, 324 బీఎన్ఎస్ఎస్ 152 పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందన్నారు. ఈ ఉత్తర్వులు రాచకొండ పరిధిలోని అమలు కానున్నట్లు చెప్పారు.

గాంధీ జయంతి సందర్భంగా లంగర్‌హౌజ్ బాపూఘాట్‌లో విద్యార్థులు పుష్పాలతో నివాళులర్పిస్తున్న దృశ్యం

దేవినవరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబు

-దూల్‌పేటలో జోరుగా అమ్మవారి విగ్రహాల తయారీ

ఆబిడ్స్ ప్రభాతవార్త ప్రతినిధి: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పర్వదినాన్ని పురస్కరిం చుకుని ప్రజలు పది రోజులపాటు ఘనంగా జరు పుకునే దేవి నవరాత్రిఉత్సవాలను నగరం ముస్తా బువుతుంది.ఈనెల 3వ తేదిన ఉత్సవాలు ప్రారం భమై ఈనెల 12వ తేది వరకు కొనసాగుతాయి. తొమ్మిది రోజులపాటు మాతా జాగరణ జరిగే రోజు నిర్వహించనున్న ప్రత్యేక సాంస్కృతిక ప్రద ర్శనలకు కూడా జోరుగా ఏర్పాట్లు జరుగుతా యి. ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే దాండి యా, గర్బానృత్య ప్రదర్శనల నిమిత్తం కోల్‌కత్తా, ఢిల్లీ నుంచి కళాకారులను రప్పించేందుకుగా ను నిర్వాహకులు జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

దూల్‌పేటలో అమ్మవారి విగ్రహాలు.... దేవినవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని విగ్రహాలకు తయారీ నిలమైన దూల్‌పేటలో అమ్మ వారి విగ్రహాలను మూడు పీట్లనుంచి 10పీట్ల వరకు అమ్మవారి విగ్రహాలను తయారు చేస్తున్నా రు.నిర్వాహకులు కూడా అమ్మవారి విగ్రహాల తయారీకి అడ్వాన్స్ ఇచ్చినట్లు తయారీదారులు తెలిపారు.500వందల రూపాయలనుంచి 50వేల వరకు విగ్రహాలను అమ్ముకునే విధంగా తయారు చేసినట్లు చెప్పారు.సింహంపై అమ్మవారి విగ్రహా లను రూపొందించి తుద్దిమెరుగులు దిద్దుతు న్నారు.దూల్‌పేట నుంచి 500వందల విగ్రహాలు నగరంలోని ఆయా మండపాలు,దేవాలయాలకు చేరానున్నట్లు తెలిసింది.దసరాపండుగను పురస్క రించుకుని దుర్గానవరాత్రోత్సవాల్లో భాగంగా విగ్రహా ప్రతిష్టాపనకు పోలీసుల అనుమతి తప్పని సరి పోలీసులు అంటున్నారు.ఈనెల3వ తేదినుం చి ప్రారంభమయ్యే ఉత్సవాలకు నగర పోలీసులు సిద్ధమవుతున్నారు.శాంతిభద్రతలను కాపాడేందు కుగాను ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరు తున్నారు.నగర పోలీసు కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రభుత్వ ఆదేశాల మేరకు డిజెపై నిషేదించారు.

అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల ముఠా అరెస్టు

సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ చంద్ర మోహన్ కుమార్.

మెహిదీపట్నం,అక్టోబర్ 02, ప్రభాతవార్త : అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న రెండు ముఠాలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు సౌత్ అండ్ వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు. బుధవారం మెహిదీపట్నం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ జి.చంద్ర మోహన్ కుమార్ అంతర్ రాష్ట్ర ముఠాల వివరాలను వెల్లడించారు. గత నెల 30న హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రవీంద్రభారతీ హైస్కూల్ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా అదుపులోకి తీసుకొని విచారించారు. సయ్యద్ అబ్దుల్లా (32) మల్లెపల్లి, అనాస్ అహ్మద్ (24) గోవండి మహారాష్ట్ర, ఇర్ఫాన్‌రాజ్‌షేక్ (20) దారావి మహరాష్ట్రకు చెందిన వీరి వద్ద నుంచి 4 సెల్‌ఫోన్‌లతో పాటు 144.72 ఓజీవీడు గాంజని స్వాదీ నం చేసుకోగా దీని విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుందన్నారు. అదే విదంగా అసీఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడిమల్కాపూర్ సాయిబాబా దేవాలయం వద్ద అనుమానస్పదంగా కనిపించిన ఒవ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను ఒడిస్సా మల్కన్‌గిరికి చెందిన అంతల్ గోబర్ధ న్ (32) గా గుర్తించారు. ఇతని వద్ద నుంచి 1 సెల్‌ఫోన్, 2 కేజీల హాష్ ఆయిల్ దీని విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందన్నారు. ఇతను ఒడి స్సాలోని కోరాపుట్ జిల్లా నివాసి అయిన మనోజ్‌ను కలుసుకొని గత ఐదు సంవత్సరాలుగా గంజ, హాష్ ఆయిల్‌ను నగరంలోని హైదరాబాద్, విశాఖపట్నం ప్రాంతాలలోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు. మనో జ్ డెలవరీ పరిమాణం ఆధారంగా లాభాలను పంచుకోవడంతో పాటు గోబ ర్ధన్‌కు ప్రయాణ ఖర్చులను ఇచ్చేవాడు. అయితే మనోజ్ ఎప్పుడూ కస్టమర్ పేర్లు, లేదా మొబైల్ నంబర్‌లను బహిర్గతం చేయలేదు. ఐదు రోజుల క్రితం మనోజ్ హైదరాబాద్‌లోని ఒకస్టమర్‌కి 2 కిలోల హాష్ ఆయిల్ డెలివరీ చేయా లని గోబర్ధన్‌కు సూచించడంతో అతను గుడిమల్కాపూర్‌లోని సాయిబాబా దేవాలయం వద్ద అనుమానస్పదంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు కనిపించడం తో అతన్ని పోలీసులు అదులోకి తీసుకోని విచారించారు. మనోజ్ పరారిలో ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీని వాసరావు, ఆసీఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.రాంబాబు, హబీబ్‌నగర్ ఎస్ఐ ఆర్. శరత్‌చంద్ర, వి.సందీప్, కలీముద్దీన్, సిబ్బంది ఉన్నారు.

దసరా,బతుకమ్మ, వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే తలసాని

బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 2 ప్రభాతవార్త: ఈ సంవత్సరం తన పుట్టిన రోజు వేడుకలకు కార్యకర్తలు, అభిమానులు దూరంగా ఉండాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. తమ సోదరుడు తలసాని శంకర్ యాదవ్‌ను కోల్పోయి నందున ఈ నెల 6వ తేదీన తన పుట్టిన వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకంగా నిలిచే పండుగలను ప్రజలు గొప్పగా, సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి బతుకమ్మ,దేవీ నవరాత్రుల పూజలు జరగనున్నాయన్నారు. 9 రోజుల పాటు జరిగే బతుకమ్మ, నవరాత్రి వేడుకలు ప్రశంతంగా ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కొలను లక్ష్మి, టీ.మహేశ్వరి, కురుమ హేమలత, మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణ గౌడ్, శేషుకుమారి, బిఆర్ఎస్ ఆయా డివిజన్ల అధ్యక్షులు గుర్రం పవన్‌కుమార్ గౌడ్, అత్తెల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరిక్రిష్ణ, నాగులు, హన్మంత్‌రావ్, కొలను బాలరెడ్డి, వెంకటేషన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ నగర్‌లో అన్నదానం చేసిన జంపనప్రతాప్

1వ వార్డు బాపూజీ నగర్‌లో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 2 ప్రభాతవార్త: అమావాస్యను పురస్కరించుకొని కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీదేవీ నల్లపోచమ్మ అలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్తాపకులు ప్రకాశ్ బాంటి యాలు ప్రారంభించారు. ప్రతి అమావాస్యకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అలయకమిటీ ఽసభ్యులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్ ముదిరాజ్, మారుతీ గౌడ్, జహింగీర్,అశోక్,రామారావు, నర్సింహ్మ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బోరబండ సైట్ 5లో స్వచ్ఛత యు సేవా కార్యాక్రమంలో పాల్గొన్న కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్.

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 2, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత శుభ్రతతో పాటు సమాజం ఆరోగ్యవంతంగా ఉండే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని గ్రేటర్ మాజీ ఉపమేయర్ బోరబండ కార్పోరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. మంగళవారం జాతి పిత మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని బోరబండలోని ఎన్ఆర్ఆర్‌పురం సైట్4,5 సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగల్ అజాజ్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవింధగా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ఛత యు కార్యక్రమంలో మొక్కలు నాటి స్వచ్ఛతపై స్థానికంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ విద్యారావు, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ కుష్బు, జిల్లా అధికారి విజయ్, యాదగిరి, సంక్షేమ సంఘం అధ్యక్షులు మొగల్ అజాజ్ బేగ్, నాయకులు మొగల్ కాశీం బేగ్, ఎమ్‌డి ఫరీదుద్దీన్, షేక్ సమీర్, అహ్మద్, జావేద్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బోరబండ బస్టాండు వద్ద, సైట్ 2లోని సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ కమిటి హాల్ వద్ద మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అమావాస్య రోజున కార్మికులు పనులు బంద్ చేయాలి

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 3, ప్రభాతవార్త : అమావాస్య రోజున విధిగా కార్మికులు పనులను బంద్ చేయాలని గ్రేటర్ హైదారాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అద్యక్షులు మహ్మద్ హైమద్ అన్నారు. మంగళవారం రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ ఫాతిమా నగర్ జోన్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషిచేస్తున్నామని జోనల్ పరిధిలో కార్మికులు తప్పని సరిగా గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు. లేబర్ కమీషనర్ నుంచి ఇన్స్ రెన్సూ డబ్బులు పొందే వరకు కమీషనర్ ద్వారానే డబ్బులు అందేలా చూడాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికులకు రూ.6లక్షలు ఇస్తున్నారని దానిని రూ.10లక్షలకు పెంచాలన్నారు. లేబర్ కార్మికులు పెళ్ళికి రూ.60వేలు ఇస్తున్నారని వాటిని రూ.1లక్ష వరకు పెంచాలన్నారు. అదేవిధంగా ఇద్దరు పిల్లలు ఉన్నవారికి రూ.30వేలు ఇస్తున్నారని వాటిని రూ.60వేల వరకు పెంచాలని కోరారు.అదేవిధంగా తమకు శాశ్వత కార్యాలయం కోసం స్థలం కేటాయించాలని ప్రభుత్వం తరపున డివిజన్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డిని కోరారు. ఈకార్యక్రమంలో ముజీబ్, ఫారుక్, సింగారి శ్రీనువాస్, ఎమ్.శివాజి, రాజుగౌడ్, బంగారి, టైసన్ శ్రీను, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మురుగు రహిత నగరమే లక్ష్యం

- జలమండలి జిఎం సాయిలక్ష్మి

అత్తాపూర్ అక్టోబరు2,ప్రభాతవార్త : మురుగు రహిత నగరమే లక్ష్యంగా జలమండలి చేపడుతున్న కార్యక్రమానికి ప్రజలు భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ జలమండలి జిఎం సాయి లక్ష్మి పేర్కొన్నారు.బుధవారం జలమండలి ఆధ్వర్యంలో ఈనెల 2 నుండి డిసెంబరు 2024 వరకు చేపట్టనున్న సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం కార్యక్రమానికి జిఎం సాయిలక్ష్మి,బిజిఎం జోహర్,మేనేజర్లు సాజిద్,శ్రావ్య రెడ్డి,ఇన్స్‌పెక్టర్లు జావిద్,అక్తర్‌లతో కలిపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వేలాది బస్తీలున్న హైదరాబాద్ నగర జనాభాకు ఒకవైపు మంచినీటిని అందిస్తునే నగర ప్రజలు వదిలిన లక్షలాది ఎమ్మెల్టీల మురుగునీటిని కూడా శుభ్రం చేస్తూ భూగర్భ జలాలు కలుషితం కాకుండా నిరోధించడం జరుగుతున్నదని ఈ ప్రక్రియ వెనుక వేలాది మంది కార్మికులు సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు.అంతర్జాతీయ స్థాయి నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి అడుగులు ముందుకు వేద్దాం అన్ని పేర్కొన్నారు.

బోయిన్‌పల్లిలో మహాత్మగాంధీకి నివాళులర్పిస్తున్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

5వ వార్డు గాంధీ నగర్‌లో గాంధీకి నివాళులర్పిస్తున్న బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

మటిపోర్ట్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కంటోన్మెంట్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నివేదిత, మాజీ బోర్డు సభ్యురాలు అనితా ప్రభాకర్ తదితరులు

గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మేయర్

కార్మిక నాయకులు చింతల నాగరాజు తన నివాసంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కార్మికులతో కలిసి గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.

మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద

మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న శ్రీశైలం యాదవ్

మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి

గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

గాంధీకి నివాళులు అర్పిస్తున్న హన్మత్‌రెడ్డి

మహాత్మాగాంధీకి నివాళులు అర్పిస్తున్న శేషుకుమారి

మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని.

ఎంజీ రోడ్డులో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న డా.కోట నీలిమ.

మహాత్మగాంధీకి నివాళులు అర్పిస్తున్న వల్లూరపు శ్రీనివాస్ కుమార్ తదితరులు

అహింసా దినోత్సవం సందర్భంగా పారిశుద్య కార్మికులకు నూతన వస్త్రాలను అందించిన ఫ్రెండ్ స్వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

నార్సింగి మున్సిపాలిటీలో గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి తదితరులు.

నివాళులు అర్పిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠాజైసింహా, ఎర్రం శ్రీనివాస్‌గుప్త

మాణికేశ్వరీనగర్‌లో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గాంధీ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి తహసీల్దార్ రాములు ఇతర అధికారులు నివాళులర్పిస్తున్న దృశ్యం

మణికొండలో గాంధీ జయంతిని ఘనంగా జరుపుకుంటున్న ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు.

వట్టినాగులపల్లిలో గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నేతలు

నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్, డిఎంసి ఖాదన్‌మోయియుద్దీన్ తదితరులు

శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తున్న అసోసియేషన్ నాయకులు

గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

పేద విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు

శంకర మఠంలో సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్కాలర్ షిప్‌లు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు.

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త : ఎంతో మంది పేద విద్యార్థులకు చదువుకోసం, నిరుద్యోగ మహిళలకు కుట్టు శిక్షణ వంటి సేవా కార్యక్రమాలను సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయడం ఎంతో అభినందనీయమని బొందాడ గ్రూప్ చైర్మన్, మానేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బొందాడ రాఘవేంద్రరావు అన్నారు. సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ 18వ వార్షికోత్సవ వేడుకలు మోతీనగర్ శంకరమఠంలో ఘనంగా నిర్వహించారు. 70ఏళ్ళకు పైబడిన పలువురు వయోవృద్దులు పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరు 18ఏళ్ళ క్రితం సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఎంతో మంది దాతల సహకారంతో ప్రతి ఏటా అక్టోబర్ 2వ తేదిన వార్షికోత్సవం నిర్వహించి నిరుపేద విద్యార్థుల చదువు కోసం సాయం చేయడం అంతేకాకుండా వైద్యం ఉపాధి వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిరుపేద మహిళలకు కుట్టు శిక్షణ అల్లికలు, జూట్ బ్యాగుల తయారి వంటివి నేర్పించి కుట్టు మిషన్‌లను కూడా ఉచితంగా అందజేశారు. ఇందులో ముఖ్యంగా ఎస్ఎన్ భైరెడ్డి, సిఎస్ఆర్ మూర్తి, పిఎస్ మూర్తి, ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, సీతారామయ్యలతో పాటు మరికొంత మంది ట్రస్ట్‌లో సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా భైరెడ్డి వనరులను సమకూర్చడంలో దాతల వద్ద విశేష కృషి చేస్తున్నారు. ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులు నోట్‌బుక్కులు, వివిధ పాఠశాలల్లో మౌళిక వసతులకు ట్రస్ట్ ద్వారా కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా జిహెచ్ఎంసి కార్మికులకు కూడా వస్త్రాలు, వంట సామాగ్రి వంటి అందివ్వడం జరుగుతుంది. ఎంతోమంది పేద విద్యార్థులలు ఈ ట్రస్ట్ ద్వారా అందే స్కాలర్‌షిప్‌లతో వారి చదువును కొనసాగిస్తున్నారు.గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో దాదాపు 100మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్‌లను అందజేశారు.

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మ వారి ఆలయాలు ముస్తాబు

బేగంపేట అక్టోబరు 2,ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మవారి ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి.జంట నగరాల పరిధిలోని అన్ని అమ్మ వారి దేవాలయాలతో పాటు దసరా శరన్నవరాత్రులు నిర్వహించేందుకు ఇప్పటికే మండపాల నిర్వహకులు అమ్మ వారి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు.సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో అమ్మవారి దసరా శరన్నవ రాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తయ్యాయి.అలాగే బేగంపేట లోని శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి ఆలయం,మయూరి మార్గ్‌లోని శ్రీమహాలక్ష్మీ నల్లపోచమ్మ దేవాలయం,ప్రకాశంనగర్‌లోని శ్రీ భూలక్ష్మి దేవాలయం ఇలా అన్ని ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి.దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అందంగా అలంకరించడంతో పాటు వివిధ రకాలైన పూలతో సుందరంగా ముస్తాబు చేసారు.అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ఆలయాల అధికారులు నిర్వహకులు ముందస్తు ఏర్పాట్లు చేసారు.అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తుండటంతో అమ్మ వారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలు,మండపాలకు తరలి రానున్నారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో మహిళలు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు రోజుకో రూపంలో కనిపించే అమ్మవారిని కన్నులారా వీక్షించి తరించనున్నారు.

మద్యపాన నిషేదంపై శపథం

అత్తాపూర్ అక్టోబరు2,ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అత్తాపూర్ డివిజన్ హైదరగూడ వాసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. శుభకార్యాలలో,దావత్‌లలో మద్యపానాన్ని నిషేదిస్తూ తీర్మానించారు.అన్ని సామాజిక వర్గాల ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు,స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు సమిష్టిగా దావతులలో మద్యపానం జోలికి వెళ్లరాదని,నిర్వాహకులు మద్యం సర్వ్ చేయరాదని శపథం చేశారు.పెళ్లిళ్లు డిన్నర్ల వంటి శుభకార్యాలు, దావత్‌లలో బహిరంగంగా మద్యపానం సేవించడం వల్ల మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని యువతరంపై దుష్ప్రభావం చూపుతోందని రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు ఇది సమాజంపై కూడా చెడు ప్రభావం చూపుతోందని వక్తలు అన్నారు.ఆర్థిక స్తోమత ఉన్న దనవంతులు దావత్‌లో మద్యపానం పంపిణీ చేయడం వల్ల ఆర్థిక స్తోమత లేని పేద మధ్య తరగతి వాళ్లు కూడా అదే దారిలో వెళ్లి ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని విచారం వ్యక్తం చేశారు.దావతులలో మందు బండ్ చైతన్య ఉద్యమం అత్తాపూర్ హైదర్‌గూడ నుంచి ప్రారంభమైందని మొదట రంగారెడ్డి జిల్లాలో ఈ నిషేదం అమలుకు ఉద్యమిస్తామని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు కొలను సుభాష్ రెడ్డి,మేడం రామేశ్వర రావు,నారగూడెం మల్లారెడ్డి,మొంద్ర కొమురయ్య,వనం నరసింహ,చిట్టిగారి చిన్న నరేందర్,రాజ్ కుమార్,కార్పొరేటర్ సంగీత ,మాజీ కౌన్సిలర్ రవీందర్,రణభక్త సమాజం అధ్యక్షుడు మొంద్ర నరసింహ,బర్ల మల్లారెడ్డి,కొలను సుధాకర్,సాబాద విజయ్,శేఖర్ రెడ్డి,సామాజిక కార్యకర్త జర్నలిస్టు మేడం మధుసూధన్,రావుల జంగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దేవాలయంలో చండిహోమం

అన్నదానం చేస్తున్న భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

బేగంబజార్,అక్టోబర్ 2ప్రభాతవార్త: కోఠి బ్యాంక్‌స్ట్రీట్‌లైన్‌లోని చారిత్రాత్మకమైన నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయంలో చండిహోమం,యజ్ఞపూజలను నిర్వహించారు.ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులుఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈకార్యక్రమంలో సేనా ప్రతినిధులు శ్రీకాంత్,ప్రభు,రవి,విఠల్,అశీష్ తదితరులు పాల్గొన్నారు.కాగా పెద్దల అమావాస్య కావడంతో బుధవారం తెల్లవారు జామునుంచే పలు దేవాలయాలు,గోశాల వద్ద అన్నదానాలు, పండ్లు,పలహారాలు పేదలకు అందచేశారు.

ప్రజల మన్ననలు అందుకున్న అధికారి శ్రీధర్‌గౌడ్

- నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

నార్సింగి టిపిఓ శ్రీధర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, సిబ్బంది.

నార్సింగి, అక్టోబర్ 2 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ టిపిఓ శ్రీధర్‌గౌడ్ బుధవారం పదవీ విరమణ పొందారు. ఆయనకు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి, సిబ్బంది ఘనంగా వీడ్కోలు తెలిపారు. అందరూ పుష్పగుచ్చాలిచ్చి శేష జీవితం ఆనందమయంగా, ఆరోగ్యంగా ఉండాలి కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కమీషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని, ఎక్కడ పని చేసినా అంకిత భావంతో పని చేసి ప్రజలకు మేలు జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. నార్సింగిలో మూడేళ్లుగా టిపిఓగా పని చేసిన శ్రీధర్‌గౌడ్ తన పనితీరుతో ప్రజల మన్ననలు అందుకున్న అధికారిగా గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యకమంలో మేనేజర్ యోగేష్, టిపిఎస్ హరిక, సిబ్బంది ముంగి మధు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం : తలసాని

మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్న వారిని ఆప్యాయంగా పలుకరిస్తున్న తలసాని.

బేగంపేట అక్టోబరు 2,ప్రభాతవార్త

రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని తలసాని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణాగౌడ్,కొసికే కిరణ్మయి కిషోర్, మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు జలంధర్ గౌడ్ పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించండి

హైదరాబాద్ ఆర్‌జేడీకి బడ్జెట్ పాఠశాలల సమస్యలు వివరిస్తున్న నేతలు

ముషీరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త: ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించి, కార్పోరేట్ పాఠశాలలను నియంత్రించాలని తెలంగాన రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎన్.రెడ్డి, కే.అనిల్‌కుమార్‌లు విజ్ఞప్తి చేశారు. బుధవారం ట్రస్మా నూతన కార్యవర్గం హైదరాబాద్ ఆర్‌జేడీ విజయలక్ష్మిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రైవేట్ పాఠశాలల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బడ్జెట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేయాలని, పాఠశాలలపై వత్తిడి చేసే విద్యార్థి సంఘాలపై చర్యలు తీసుకోవాలని ఆర్‌జేడీని కోరినట్లు తెలిపారు. ట్రస్మా విజ్ఞప్తులపై విజయలక్ష్మి సానుకూలంగా స్పందించారని, బడ్జెట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం ఆర్‌జేడీని శాలువాతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు కే.శ్రీకాంత్‌రెడ్డి, కందాల పాపిరెడ్డి, చింతల రాంచందర్, అనంతరెడ్డి, పి.వి.రామ్‌నర్సయ్య, బానాల రాఘవ, జయరాం ప్రసాద్, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి : కేవల్‌చంద్ జైన్

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేవల్‌చంద్ జైన్

చిక్కడపల్లి, అక్టోబరు 2 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ప్రముఖ పారిశ్రామికవేత్త కేవల్‌చంద్ జైన్ అన్నారు. బుధవారం చిక్కడపల్లిలో ప్రముఖ వ్యాపారవేత్తలు లాల్‌చంద్ జైన్, అమర్‌నాథ్‌జైన్ జ్ఞాపకార్థం కేవల్‌చంద్ జైన్, విశాల్‌కుమార్ జైన్, దీక్షాట్రావెల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కేవల్‌చంద్ జైన్ ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో కేవల్‌ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు రాజేంద్రనాథ్, బబ్లూ, విశాల్‌కుమార్, అంకుస్ కుమార్, రమేశ్, పవన్, శ్రీనివాస్, నవనీత్, సిద్దూ, విపిన్, రజనీకాంత్, వినయ్, బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యంలో కందుకూరి, కొలకలూరి విశిష్టత ఎంతో గొప్పది

-కళారత్న, ప్రముఖ సాహితీవేత్త బిక్కికృష్ణ

కవులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 2 ప్రభాతవార్త: తెలుగు సాహిత్యంలో కందుకూరి, కొలకలూరి విశిష్టత ఎంతో గొప్పదని కళారత్న, ప్రముఖ సాహితీవేత్త బిక్కికృష్ణ అన్నారు. బుధవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని సిటీ కల్చరల్ సెంటర్‌లో విమలసాహితీసమితి అధినేత జల్లివిధ్యాధరరావు ఆధ్వర్యంలో తెలుగు సాహితీచరిత్రలో లిటరరీ క్వెస్ట్-సాహిత్యక్విజ్ పోటీ కందుకూరి విరేశలింగం, ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్యంపై జరిగింది. జంటనగరాల నుండే కాకుండా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి కూడా సాహితీవేత్తలు పాల్గొన్నారు. కందుకూరి ఆధునిక తెలుగు సాహిత్యానికి ఉద్యమ నాయకుడని, కొలకలూరి ఇనాక్ పీడిత తాడిత జనాల గొంతును సాహిత్యంలో బలంగా వినిపించిన ఒక ఆశాజ్యోతి అని అన్నారు. వీరువురి సాహిత్యం నిలిచి ఉన్నంతవరకు మిగిలి ఉంటుందన్నారు. ఇటువంటి సరికొత్త కార్యక్రమాలకు తెరదీసిన విమలసాహితీసమితి ఇటువంటి కార్యక్రమాలను నిరంతరాయంగా జరిపించాలన్నారు. తెలుగుసాహిత్యంలో శైలి, శిల్పం గురించి వివరణాత్మకంగా తెలిపారు. ఈ పోటీలను సాహితీవేత్తలు డాక్టర్ రాధాకుసుమ, పెదూరి వెంకటదాసు సమన్వయం చేయగా మొదటి బహుమతిని కళాగోపాల్ బృందం గెలుచుకుంది. రెండవ, మూడవ బహుమతిని భీమా శ్రీనివాసరావు, చేపూరి కుమార్, కోగంటి ఉషారాణి బృందం గెలుచుకున్నారు. అంతకుముందు డాక్టర్ రాధాకుసుమ నేతృత్వంలో కవిసమ్మేళనం జరిగింది.

ఆర్‌జికె క్వార్టర్స్‌లో మంచి నీటి సమస్యను పరిష్కరిస్తా

- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

ఆర్‌జికే పింక్ క్యార్టర్స్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి,వాటర్ వర్క్స్ అధికారులు

మైలార్‌దేవ్‌పల్లి,అక్టోబరు 2 ప్రభాతవార్త :

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆర్‌జికే పింక్ క్వార్టర్స్‌లో మంచి నీటి ఇబ్బందులు కలగకుండ రెండు మూడు రోజులలో సమస్యను పరిష్కరిస్తానని డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆర్‌జికె పింక్ క్వార్టర్స్ ప్రాంతంలో బుధవారం ఆయన వాటర్ వర్క్స్ జిఎం సాయి లక్ష్మి,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్‌జికె క్వార్టర్స్‌లో మంచి నీటి ఇబ్బందులు కలగకుండ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కాలనీ వాసులకు తెలిపారు. పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రూ.3.92కోట్లతో మంజీరాపైప్‌లైన్ రోడ్డు పనులు : జగదీశ్వర్‌గౌడ్

మంజీరాపైప్‌లైన్ రోడ్డును పరిశీలిస్తున్న నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

ఆర్టీసీకాలనీలో పెండింగ్‌లో ఉన్న మంజీరాపైప్‌లైన్ రోడ్డుపనులను రూ.3.92కోట్ల నిదులతో వెంటనే పూర్తి చేసేందుకు కృషిచేస్తామని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మైహోమ్స్ గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ సభ్యులతో మంజీరా పైప్‌లైన్ రోడ్డు అభివృద్ధిపై అసోసియేషన్ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీ కాలనీలోని మంజీరాపైప్‌లైన్ రోడ్డును ఆయన పరిశీలించారు. మంజీరా పైప్‌లైన్ రోడ్డు అభివృద్ధికి 3.92 కోట్లతో వారం రోజులలో పనులు ప్రారంభించి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇంచార్జి మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబుల దృష్టికి తీసుకువెళ్లి నియోజక వర్గ అభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. ఇప్పటికే రెండు భాగాలుగా మంజీర పైప్‌లైన్ సీసీ రోడ్డు నిర్మాణం పనులు సుమారు కోటీ,తొంభైఏడు లక్షల రూపాయలతో మైహోమ్స్ నుంచి విజేత సూపర్‌మార్కెట్ వైశాలి నగర్ వరకు, అదే విధంగా 1.95లక్షలతో వైశాలి నగర్ నుంచి హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ వరకు వారం రోజులలో పనులు ప్రారంభిస్తామన్నారు. లింగంపల్లి బస్‌స్టాప్,బీఆర్ గ్యాస్ నుంచి హుడాకాలనీ ఓల్డ్ పోలీస్‌స్టేషన్ వరకు 1.69కోట్లతో సీసీ రోడ్డు కూడా మంజూరు చేయించి త్వరలో పనులు ప్రారంభించే బాధ్యత తీసుకుంటామన్నారు రాబోయే తరాలకు మేలు జరిగేలా తన దృష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని అన్నారు. గెలుపు ఓటములకు అతీతంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు ప్రయత్నం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు ఈ సందర్భంగా కాలనీ వాసులు తీసుకువచ్చిన సమస్యలపై వెంటనే ఫోన్ ద్వారా సంబందిత అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు శేఖర్ ముదిరాజ్,కరుణాకర్‌రెడ్డి, కృష్ణ,మైహోమ్స్ ప్రెసిడెంట్ ప్రశాంత్, శ్రీశైలం,మురళి, సాయినాథ్‌గౌడ్,కృష్ణమూర్తి,కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 2 ప్రభాతవార్త: చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చేపూరి లక్ష్మణ్ గుప్త, మాజీ అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త ఆధ్వర్వంలో బుధవారం ఆర్టీసిక్రాస్ రోడ్స్ లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో స్వర్గీయ ఎస్వీ.సుబ్బారావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు లక్ష్మీనారాయణ, రమణ, సహదాత ప్రొద్దుటూరి నరసింహారావు సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పల్లెర్ల రమేశ్, బాలచంద్, రవి గుప్త, సింగారపు శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జగదాంబ దేవాలయంలో దేవి నవరాత్రి యజ్ఞ మహోత్సవాలు

సుల్తాన్ షాహిలోని శ్రీ జగదాంబ దేవాలయం

యాకుత్‌పుర,అక్టోబరు 2 ప్రభాతవార్త :

పాతబస్తీ సుల్తాన్‌షాహిలోని శ్రీ జగదాంబ దేవాలయంలో అత్యంత వైభవంగా శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలను నిర్వహించనున్నామని మందిరం కమిటి చైర్మన్ రాకేష్ తివారీ తెలిపారు.దేవాలయంలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడ శ్రీ దేవి నవరాత్రి యజ్ఞ మహోత్సవాలు జరుగుతాయని ఆయన తెలియజేశారు.4వ తేదీన మహిళా మూర్తులచే లక్ష పుష్పార్చన,5న రంగోళీ పోటీలు, 6న దాండియా,బతుకమ్మ కార్యక్రమాలు,12న యజ్ఞ మహా పూర్ణహుతి,అమ్మ వారి రథం ఊరేగింపు తదితర కార్యక్రమాలు జరుగుతాయని రాకేష్ తివారీ తెలిపారు.కాగా ఘాన్సీ బజార్,కోకరివాడి,షక్కర్ కోట,చేలాపుర, పెట్లాబూర్జు, పురానాపూల్,గౌలిపుర ప్రాంతాలలో వైభవంగా శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు జరగనున్నాయి.ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్న శ్రీ దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : సిఈఓ మధుకర్ నాయక్

మట్‌పోర్ట్ హ్లే గ్రౌండ్ వద్ద మార్థన్ ఫ్రోగ్రామ్‌లో పాల్గొన్న సిఈఓ. మధుకర్ నాయక్,మాజీ బోర్డు ఉపాధ్యక్షులు జంపనప్రతాప్, పాండు యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,అక్టోబర్ 2 ప్రభాతవార్త: ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం,రన్నింగ్, ఎంతో ఉపయోగపడుతుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ డి. మధుకర్ నాయక్ తెలిపారు. స్వచ్ఛతాహి సేవా 2024 మార్థన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో మట్‌పోర్ట్ హాకీ గ్రౌండ్‌లో నిర్వహించిన మార్థన్ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా రోగాల నివారణకు శుభ్రత పాటించాలని కోరుతూ 2 కె.రన్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిఈఓ పల్లవి విజయ్ వన్నీ, బోర్డు శానిటరీ సూపరిండెంట్‌లు ఎం.దేవేందర్, ఆకుల మహేందర్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, మాజీ బోర్డు మెంబర్ పాండు యాదవ్, బిజెపి నేతలు బానుక మల్లికార్జున్, ఏ.పరశరామ్, వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు అమోల్ రాజు, స్కేటింగ్ అర్జున్ అవార్డు గ్రహితలతో పాటు కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులు, వివిధ కాలనీల ప్రతినిధులు, క్రీడాకారులు, వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు ఆహ్వానం

బేగంబజార్,అక్టోబర్ 2ప్రభాతవార్త:

దేవిశరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాజస్థానీ ప్రగతి సమాజ్,ఎగ్జిబిషన్ సొసైటి సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించే 52వ రామాయణమేళా ఉత్సవాలను ఈనెల 3వ తేదినుంచి12వ తేది వరకు నిర్వహించనున్నట్లు వేళా ఛీప్ కన్వీనర్ గోవింద్‌రాఠి తెలిపారు.ఈమేరకు ఉత్సవాలకు హర్యానాగవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసి 12వ తేదిన నిర్వహించే రాముడిపట్టాబిషేక ఉత్సవానికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందచేశారు.ఈకార్యక్రమంలో మేళా సభ్యులు మనోజ్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం

-ఎమ్మెల్యే కెపి వివేకానంద

మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద

జీడిమెట్ల, అక్టోబర్ 2, ప్రభాతవార్త

సూరారం సాయిబాబా నగర్ నందు బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు వెంకటస్వామి, యూసుఫ్, ప్రభాకర్, మన్నన్, రవి, సిద్ధిక్ పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాల సాధనకై కృషి చేద్దాం

తెలంగాణ అమరవీరులకు తర్పణాలు వదులుతున్న తెలంగాణ న్యాయవాదులు

ముషీరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త : తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధనకై కృషి చేయటమే వారికి మనం ఇచ్చే నివాళి అని, అప్పుడే వారి ఆత్మలకు నిజమైన శాంతి చేకూరుతుందని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మహాశయ అమవాశ్య సందర్భంగా ఆయన న్యాయవాదులతో కలసి కాశీలోని గంగానదిలో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు తర్పణాలు వదిలి, పిండప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా, నైతిక బాధ్యతను గుర్తెరిగి, కాశీలోని హనుమాన్ ఘాట్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, అమరవీరులను స్మరించుకోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి పార్థసారథి, పి.వీరేందర్‌రెడ్డి, బాను శేషగిరి, పి.దేవేందర్‌రెడ్డి, రవిచందర్ పాల్గొన్నారు.

మహిళ హత్య

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 2, ప్రభాతవార్త

ఓ మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం లోధ అపార్ట్‌మెంట్స్ సమీపంలోని ఉదాసీనమఠం నిర్మానుష్య స్థలంలో సుమారు 30 సంవత్సరాలు ఉన్న ఓ గుర్తు తెలియని మహిళ అనుమానస్పద స్థితిలో హత్యకు గురైనట్లు 100 డయల్ ద్వారా సమాచారం అందిందన్నారు. కూకట్‌పల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గత నాలుగు రోజుల క్రితమే హత్య జరిగినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. మృతి చెందిన మహిళ చేతిపై లక్కీ అని పచ్చబొట్టుతో రాసి ఉందని తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలానికి క్లూస్, డాగ్ స్క్వాడ్‌తో దర్యాప్తు చేపట్టామని త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

బట్టల షాప్‌కి వెళ్లిన వ్యక్తి మృతి

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 2, ప్రభాతవార్త

పండుగ కోసం బట్టల షాప్‌కి వెళ్లిన ఓ వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా మక్తల్‌కు చెందిన ప్రవీన్ కృష్ణ (37) ప్రగతి నగర్ రాజీవ్ గృహకల్పలో నివాసముంటు హుందాయ్ ట్రానిస్‌లో పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం ప్రగతి నగర్ రోడ్‌లోని బట్టలు కొనేందుకు వస్త్ర దుకాణానికి వచ్చాడు. ఒక్కసారిగా కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. వెంటనే అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టరు తెలిపారని పోలీసులు పేర్కొన్నారు. మృతుడి భార్య తేజశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

సికింద్రాబాద్, అక్టోబర్ 2 ప్రభాతవార్తః

గంధీ ఆస్పత్రి మెట్రో స్టేషన్ వద్ద పడిఉన్న గుర్తుతెలియన వృద్ధుడి మృతదేహాన్ని చిలకలగూడ పోలీసులు బుదవారం ఉదయం స్వాధీనం చేసుకొని గాంధీ ఆస్పత్రి మార్చూరికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం... 70సంవత్సరాల వృద్ధుడు గాంధీ ఆస్పత్రి మెట్రోస్టేషన్ వద్ద చనిపోయి ఉన్నాడు. ఐదడుల 7 అంగులాలు ఉన్న మృతుడు ఒంటిపై నల్ల రంగు షర్ట్ దరించాడు. సంబంధిత వ్యక్తులు ఎవరైనా ఉంటే చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

హైడ్రా దళితుల ఇళ్ల కూల్చివేతలు తక్షణమే ఆపాలి

-దళిత బహుజన పార్టీ జాతీయాధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

రవీంద్రభారతి, అక్టోబరు 2 ప్రభాతవార్త :

హైడ్రా పేరుతో దళితుల ఇళ్ల కూల్చివేతలను తక్షణమే ఆపాలని దళిత బహుజన పార్టీ జాతీయాధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ బుధవారం మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ చెరువులు, భూములు, నీటికుంటలు, రహదారులను కబ్జాచేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా నిర్మించుకున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా దళితులు, పేదలు నిర్మించుకున్న ఇళ్లను, గుడిసెలను కూల్చివేసి వారిని రోడ్డుపాలు చేయడం హేయమైన చర్యని ధ్వజమెత్తారు. ఈ అన్యాయంపై బాధితులు అల్లాడిపోతూ ఆత్మహత్యలకూ వెనుకాడడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుల నాయకత్వంలో హైడ్రా పనిచేస్తోందని, రియల్ ఎస్టేట్ బిల్డింగ్ వ్యాపారుల నుండి కోట్లలో ముడుపులు తీసుకొని కేవలం నోటీసులతో చేతులు దులుపుకుంటున్నారని, మూసీ పారి వాహిక ప్రాంతాల నివాసాలను తొలగించి పేద ప్రజలను, దళితులను భయభ్రాంతులకు మున్సిపల్, రెవిన్యూ, హైడ్రా, మూసీ ప్రాజెక్టు అధికారులు రాజ్యాంగ నివాసపు హక్కును కాలరాస్తూ ఇళ్లను కూల్చివేస్తున్నారన్నారు. మూసీనది ప్రక్షాళలన, శుద్ధి పేరుతో 40వేల కోట్ల నిధులు దుర్వినియోగం చేయడానికి మూసి ప్రాజెక్టు అధికారులు, రాష్ట్ర మంత్రులు ప్రయత్నిస్తున్నారని వడ్లమూరి ఆరోపించారు. ఇదేమా ఇందిరమ్మ ప్రజాపాలన అని కృష్ణస్వరూప్ ప్రశ్నించారు. ఈ కూల్చివేతలను ఆపాలని హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంతరావు, గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు, మాలమహానాడు జాతీయాధ్యక్షుడు డా. వి.ఎల్.రాజు, ఉపాధ్యక్షుడు జె.భాస్కరరావు, పి.సుచంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న కృష్ణస్వరూప్ తదితర నాయకులు

రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమే

-నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప..

పంజగుట్ట, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):

రక్తదానం చేయడం అంటే మరొకరి ప్రాణం కాపాడడమేనని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప పిలుపునిచ్చారు. బుధవారం గాంధీజయంతిని పురస్కరించుకుని నిమ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మానవ వనరుల అభివృద్ధి సంస్థ ట్రైనింగ్ డైరెక్టర్ డాక్టర్ మాధవితో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శిక్షణలో ఉన్న ఐఎఎస్,ఐపిఎస్, ఐఎఫ్ఎస్, ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ,స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్‌లో సెలక్ట్ అయిన ట్రైనీ ఆఫీసర్‌లు దాదాపు వందమంది ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో సౌజన్యరాణి,నిమ్స్ బ్లడ్ బ్యాంక్ నుంచి డాక్టర్ గాయత్రి, బిడుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు...శిక్షణ అనంతరం సమాజంలో ఉన్నతస్థానంలో ఉద్యోగం చేయబోయే వీరంతా రక్తదానం చేసి మిగతావారికి ఆదర్శంగా నలిచారని బీరప్ప ప్రశంశించారు.

నిమ్స్ ఆసుపత్రిలో....

గాంధీ జయంతి సందర్భంగా నిమ్స్ మెడికల్ డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్ గాంధీ పటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీగారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు.ముఖ్యంగా నిమ్స్ వైద్యరంగంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పేదరోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ ఇతీర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంవోలు డాక్టర్ సుప్రజ,డాక్టర్ జిషాన్, డాక్టర్ మణికంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

కట్టమైసమ్మ దేవాలయ ఛైర్మన్ గౌతం కుమార్ పటేల్

ముషీరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

ట్యాంక్‌బండ్ పైనున్న కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో ఈనెల 3 నుండి జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని దేవాలయ ఛైర్మన్ గౌతం కుమార్ పటేల్ కోరారు. కట్ట మైసమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికలను ఆయన ఈఓ సాంబశివరావు, ఆలయ ప్రధాన అర్చకులు సాత్విక్‌శర్మలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌతం పటేల్ మాట్లాడుతూ అక్టోబర్ 3, గురువారం ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి 12వ తేదీ, శనివారం దశమి వరకు అమ్మవారి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో ఎంతో ప్రసిద్ధి చెందిన కట్టమైసమ్మ దేవాలయంలో ప్రతి సంవత్సరం శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ ఉంటామని, నగరంలోని అనేక ప్రాంతాల నుండి భక్తులు ఎంతో మహిమగల కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకోవటానికి వస్తూ

గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

ఉప్పల్‌లో గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, రజితరెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు

చిలుకానగర్‌లో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

రామంతాపూర్‌లో గాంధీ జయంతి సందర్భంగా పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

హబ్సిగూడలో గాంధీ జయంతి సందర్భంగా పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన తదితరులు

సైదాబాద్‌లో జాతిపితకు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు సంగెడ్డి నరేందర్‌రెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ తదితరులు

లింగోజిగూడలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్‌లో నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత

చంపాపేటలో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరె రవీందర్ గుప్త, ప్రధాన కార్యదర్శి బచ్చు మహేష్ గుప్త

గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి, గణేష్‌నేత

గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న లచ్చిరెడ్డి

గాంధీ జయంతి సందర్భంగా మల్కాజిగిరి గాంధీ పార్కులో గాంధీజి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు,కార్పొరేటర్,పార్టీ నాయకులు

22వ వార్డు ఇంద్రమ్మ కాలనీలో గాంధీజి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కొసి కె ఐలయ్య,వేముల శంకర్,తదితరులు

తుర్కయంజాల్ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ అమరేందర్ రెడ్డి, నాయకులు,అధికారులు

మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చందన చెరువు కట్టపై గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మేయర్ దుర్గ దీప్‌లాల్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి: చిత్రంలో కమీషనర్ చంద్రశేఖర్, కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి జయంతిలో పాల్గొన్న మేయర్ పారిజాత, డిప్యూటీ మేయర్ శేఖర్, కమీషనర్ రఘు, కార్పొరేటర్లు, కార్యాలయ సిబ్బంది

అబ్దుల్లాపూర్‌మెట్‌లో గాంధీజయంతి వేడులకల్లో తహశీల్దార్ సుదర్శన్‌రెడ్డి, సిబ్బంది



పెద్దఅంబర్‌పేటలో మహాత్ముడికి నివాళులర్పిస్తున్న వైస్‌ఛైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు

24వ వార్డులోమొక్కను నాటి నీటిని పోస్తున్న ఛైర్‌పర్సన్, కమిషనర్

ఘనంగా గాంధీ జయంతి

మంజూరైన రోడ్డు పనులను రద్దు చేయించింది : శాయిజన్ శేఖర్

జోనల్ కమీషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్,శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, అక్టోబర్ 2 ప్రభాతవార్త: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత నాచారం ఓల్డ్ విలేజ్‌కు మంజూరైన రూ. 30. 50లక్షల రోడ్డు పనులను రద్దు చేయించిందని బీఆర్ఎస్ నాయకులు శాయిజన్ శేఖర్ ఆరోపించారు. ఈమేరకు శాయిజన్ శేఖర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్ జోనల్ కమీషనర్‌ను కలిసి సమస్యను వివరించారు. మంజూరైన పనులను ఎందుకు రద్దు చేశారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను ప్రశ్నించారు. రద్దు చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని వారు జెడ్‌సీకి వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిదంగా గతంలో మంజూరైన పనులను కూడా వెంటనే ప్రారంభించేలా చూడాలని కోరారు. ఈ సమస్యను రెండు రోజుల క్రితం జీహెచ్ఎంసీ కమీషనర్ అమ్రపాలికి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంధం నాగేశ్వర్ రావు, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందిని సత్కారించిన కార్పొరేటర్ పన్నాల

సానిటేషన్ సిబ్బందిని ఘనంగా సత్కరిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం, అక్టోబర్ 2 ప్రభాతవార్త: మహాత్మాగాంధీ జయంతిను పురస్కరించుకొని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి వార్డు కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం సానిటేషన్ పనులను చురుగ్గా చేస్తున్న సిబ్బందిని ఆయన శాలువాలు కప్పి ఘనంగా తస్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సూపర్ వైజర్ సుదర్శన్, ఎస్ఎఫ్ఏ లక్ష్మి, జవాన్ నరేష్, ప్రభాకర్ ఇతర శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

మూసీ నిర్వాసితులకు బిఆర్ఎస్ మద్దతు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మూసీ నిర్వాసితుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 2 ప్రభాతవార్త : మూసీ నిర్వాసితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతాపూర్ కెసిఆర్‌నగర్ కాలనీలో మూసీ పరివాహక ప్రాంతాల్లో పలువురు మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు, సీనియర్ నేతలు పసుల ప్రభాకర్‌రెడ్డి, సర్వ బాబుయాదవ్, ఎం. డి.జహంగీర్, ఇలిటం నరసింహారెడ్డి తదితరులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మూసీ పరివాహక ప్రాంతాల్లో నిరుపేదలు నివసించే ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం టార్గెట్ చేయడం సబబు కాదన్నారు. పేదలకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని, హైడ్రా, మూసీ నిర్వాసితులకు అండగా ఉంటామని, ఒక్క ఫోన్ చేస్తే వచ్చి తాము అండగా ఉంటామని తెలిపారు. మూసీ సుందరీకరణ పేరుతో నాటకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలను పరిశీలించి బాధితులకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు కొప్పు నర్సింగ్ రావు, చాంద్‌పాషా,సూరం శంకర్, స్వామి, సంబెట్ నరేష్, ఎం.శ్రీనివాస్‌రెడ్డి,సాగర్,మహేందర్, సంధ్య, లక్ష్మి పాల్గొన్నారు.

ఇంటింటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి : శ్రీవాణి

రామంతాపూర్‌లో ఇంకుడు గుంతల నిర్మాణంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 2 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్‌లో ఇంకుడు గుంతల నిర్మాణం, సివరేజీ వ్యర్థాల తొలగింపు చేపట్టారు. జలమండలి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి, జలమండలి జిఎం సంతోష్‌కుమార్, డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, మేనేజర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణానికి 90 రోజుల ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. డివిజన్‌లో సివరేజ్ లైన్లు శుభ్రం చేయడంతోపాటు, ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రగతినగర్‌లో మొదటి రోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, అన్ని ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు తిరిగి నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు నిరంజన్‌గౌడ్, స్థానికులు కృష్ణమూర్తి, మురళీధర్, ప్రవీణ్, బుచ్చిరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం సిఎం రిలీఫ్ ఫండ్ : కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్. అక్టోబరు 2 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎల్‌బినగర్‌కు చెందిన శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకున్నాడు. అనంతరం కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డిని కలిసి సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించాల్సిందిగా కోరడంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ శ్రీనివాస్ చేత సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. ఈ క్రమంలో సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును బుధవారం బాధితుడు శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మినీ శిల్పారామంలో దసరా, బతుకమ్మ ఉత్సవాలు

మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం.

ఉప్పల్, అక్టోబరు 2 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో బతుకమ్మ, దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. దసరా ఉత్సవాలను శిల్పారామం జనరల్ మేనేజర్ నరసింహులు ప్రారంభించారు. కొత్తగా ఏర్పాటు చేసిన స్టాల్స్, చేనేత హస్తకళల పరిశీలించారు. అనంతరం యంపీ దియేటర్‌లో కళాశ్రీ డా.రమాదేవి శిష్య బృందంచే కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు. రాజశ్రీ భోసలే, కులచంద్ర, రామ పట్టాభిషేకం, మాసన వచ్చారో, కరుణానిధిమ్, బోశంభో, గోపాలం, హిరణ్మయిమ్, లక్ష్మిమ్, వసంత, స్వరజతి, దేవదేవం భజే తదితర అంశాలను కళారులు ప్రదర్శించారు. ప్రముఖ అంత్య గురువు వోలేటి రంగమణి, డా.పెండ్యాల భారతి, డా.అనితారావు, వెంకట నాగసాయి పాల్గొని కళాకారులను అభినందించారు.

ఫేక్ మీడియా ప్రచారంపై మాజీ కార్పొరేటర్ ఫిర్యాదు

ఎల్.బి.నగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త: ప్లాటు క్రయవిక్రయానికి సంబంధించి తనపై సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డి డిమాండ్ చేశారు. టి.విఠల్‌రెడ్డి అనే వ్యక్తి 2008లో మూసీ ప్రాంతంలో భూములు అమ్మితే ఇప్పుడు జిన్నారం విఠల్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు, రేవంత్ అన్న సైన్యం పేర ట్రోల్ చేయడంపై మంగళవారం జిన్నారం విట్టల్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2008లో చైతన్యపురి మూసీ ప్రాంతంలో టి.విఠల్‌రెడ్డి అనే వ్యక్తి చైతన్యపురికి చెందిన నిరంజన్ అనే వ్యక్తికి భూమి అమ్మితే మూసీ నిర్వాసితుల లిస్ట్ రివర్‌బెడ్ రెడ్ మార్కింగ్‌లో తన ఇల్లు కూల్చి వేస్తున్నారని సోషల్ మీడియాలో నిరంజన్ మాట్లాడిన మాటలు మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, కేసీఆర్, కెటీఆర్, కవిత ఫోటోలు జోడించి దుష్ప్రచారం చేయడంపై చైతన్యపురి పోలీసులకు బీఆర్ఎస్ నేతలతో కలిసి పిర్యాదు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియా తనపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ మూసీ పరివాహక ప్రాంతంలో ఒక్క ఇళ్ళు కూల్చనియ్యమని, ఏ అధికారయంత్రాంగం, యంత్రాలు వచ్చిన తనను దాటుకుని వెళ్లాలని హెచ్చరించారు. పేదల ఉసురు తగిలి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పోయి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ త్రివేది, డివిజన్ ప్రెశిడెంట్ తోట మహేష్‌యాదవ్, నాయకులు చంద్రశేకర్‌రెడ్డి, గట్టు శ్రీనివాస్, పవన్, రమణ రెడ్డి, వీరన్నయాదవ్, కడియం మోహన్, నరహరి, అంజయ్య, శ్రీకాంత్, టింకు, శ్రీను, రవి పాల్గొన్నారు.

కొత్తపేట బిజెపి మాజీ అధ్యక్షుడు కాట దాస్ గౌడ్ మృతి

ఎల్.బి.నగర్, అక్టోబర్ 2 ప్రభాతవార్త: కొత్తపేట డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షుడు కాటా దాస్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. కొత్తపేటలోని సహదేవ్‌గౌడ్ నివాసంలో ఆయన పార్థివ దేహానికి పలు పార్టీల నాయకులు నివాళులు అర్పించారు. పూటకో పార్టీ మారుతున్న ఈ రోజుల్లో నమ్మిన సిద్ధాంతం కోసం ఎత్తిన కాషాయం జెండా దించకుండ దశబ్దాల తరబడి భారతీయ జనసంఘ్ నుండి నమ్మిన సిద్ధాంతానికి. ఎత్తిన కాషాయ బెండ దించకుండా పనిచేసిన వ్యక్తి అని నాయకులు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. కొత్తపేట స్మశాన వాటికలో దహన సంస్కారాలు జరిగాయి. నివాళులు అర్పించిన వారిలో బిజెపి జాతీయ నాయకుడు శేఖర్‌జీ, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లింగాల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు వంగ మధుసూధన్‌రెడ్డి, పవణ్‌కుమార్, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, బొల్గం యాప్పల్‌గౌడ్, ఎలిమినేటి జంగారెడ్డి, వజీర్ కుమార్‌గౌడ్, లింగాల రాహుల్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్ నూతన కమిటీ ఏకగ్రీవం

నూతన కమిటీ సబ్యులు

వనస్థలిపురం. సెప్టెంబర్.29. ప్రభాతవార్త. హయత్‌నగర్ మండల ప్రైవేటు పాఠాశాలల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనది.మండల గౌరవాధ్యక్షులుగా శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మన్ జి.రాధాకృష్ణ అధ్యక్షులుగా హయత్‌నగర్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ జి.సురేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా శివ సింధు హై స్కూల్ చైర్మన్ ఎల్.ప్రశాంత్ కుమార్, కోశాధికారిగా విజేత మోడల్ స్కూల్ చైర్మన్ రామారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్స్ సమస్య ల పరిస్కారానికి కృషిచేస్తామన్నారు.

తొర్రూరులో ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు



కార్మికులకు సర్టిఫికేట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

హయత్‌నగర్, అక్టోబరు 2 ప్రభాతవార్త: తొర్రూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. జాతిపిత చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ అమరేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దాచేపల్లి రాజు గుప్త, సంఘ ప్రతినిధులు సోమ బిక్షపతి యాదవ్, కిషోర్, రవి, రంగయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పంపిణీ

మలక్‌పేట అక్టోబరు2,ప్రభాతవార్త : ముసరాంబాగ్‌లోని హైదరాబాద్ ,రంగారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమావాస్యని పురస్కరించుకొని అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పొద్దుటూరి రవీందర్,ఉపాధ్యక్షుడు పాల మధుసూధన్, ఎం. వెంకటేశం, సభ్యులు జయరాములు,సుధాకర్, నాగభూషణం, సూర్య ప్రకాష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సబితా ఇంద్రారెడ్డి బతుకమ్మ శుభాకాంక్షలు

సరూర్‌నగర్, అక్టోబర్ 2 ప్రభాతవార్త: ప్రకృతిని ప్రేమిస్తూ పూలను పూజించే గొప్ప సంస్కృతి, సాంప్రదాయం గల బతుకమ్మ ఉత్సవాలను మహిళలు సంతోషంగా జరుపుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగలో నియోజకవర్గ మహిళలు భాగస్వాములు కావాలని కోరారు. ఆడ బిడ్డలందరూ సంతోషంగా బతుకమ్మ సంబరాలు చేసుకోవాలని ఆమె సూచించారు.ఈసందర్భంగా నియోజకవర్గ మహిళలలకు బతుకమ్మ ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

సైదాబాద్. అక్టోబరు 2 ప్రభాతవార్త: జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీభవన్‌లో తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి తరలివచ్చిన సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

పారిశుధ్య కార్మికులను సన్మానించిన బడంగ్‌పేట్ మేయర్ పారిజాత, కమీషనర్ రఘు

సరూర్‌నగర్, అక్టోబర్ 2 ప్రభాతవార్త: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ముగింపు సందర్భంగా బుధవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్య కార్మికులకు సన్మానం నిర్వహించి బహుమతులను అందజేశారు. కమీషనర్ జి.రఘు పర్యవేక్షణలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ వంకాయల యాదగిరి ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పారిశుధ్య కార్మికులను సన్మానించి జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, సూర్ణగంటి అర్జున్, తోట శ్రీధర్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బొల్లారం రాష్ట్రపతి నిలయంలో విద్యార్థుల సందడి

రాష్ట్రపతి నిలయానికి తరలివెళ్ళిన లార్డ్స్ విద్యార్థులు

సరూర్‌నగర్, అక్టోబర్ 2 ప్రభాతవార్త: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బస చేసిన సికింద్రాబాద్‌లోని బొల్లారంలో బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్, జిల్లెలలగూడలకు చెందిన లార్డ్స్ పాఠశాలల విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా అక్కడ ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న భారతీయ కళా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న లార్డ్స్ విద్యార్థులు సందడి చేశారు. ఇందులో భాగంగా స్వచ్ఛ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేలా వారు చేసిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. అయితే రాష్ట్రపతి నిలయంలో తమ ప్రదర్శనల ద్వారా అలరించిన విద్యార్థులను లార్డ్స్ సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు.

ముమ్మరంగా సేవా కార్యక్రమాలు : అంజని కుమారి

నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్న అంజనీకుమారి తదితరులు

మలక్‌పేట అక్టోబరు2,ప్రభాతవార్త : సేవ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర సిఎస్సి కోర్టు సూపరింటెండెంట్ పివిపి అంజని కుమార్ పేర్కొన్నారు.హెల్ప్ ఫౌండేషన్ సత్తెనపల్లి ఆధ్వర్యంలో నగరంలోని ఎస్ఆర్‌డిజి పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది ఆర్థిక సహకారంతో ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా వివిధ ప్రాంతాలలో ముంపు భారిన పడ్డ కుటుంబాలకు ఆహార పొట్లాలు,నిత్యవసర వస్తువులను పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వరదలలో సర్వం పొగొట్టుకున్న బాధిత కుటుంబాలకు తమవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.మనతో ఏ బంధం లేని వారికి సహాయం చేసినప్పుడు నిజమైన ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కంచర్ల బుల్లి బాబు,సురేష్,మంజు,తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల ఆత్మీయ పండుగ బతుకమ్మ ఉత్సవాలు

-కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

మలక్‌పేట అక్టోబరు2,ప్రభాతవార్త : ఆడపిల్లల ఆత్మీయ పండుగ బతుకమ్మ ఉత్సవాలు అన్ని ముసారంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.జిహెచ్ఎంసి శానిటైజేషన్ డిపార్ట్‌మెంట్ వారు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మొదటి రోజు ఎంగలి పూల బతుకమనమ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం సానిటేషన్ వర్కర్స్,స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, స్వచ్ఛ కార్మికులకు ,శానిటేషన్ వర్కర్స్ సభ్యులకి గాంధీ జయంతి సందర్భంగా ప్రదాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు వారిని శాలువాతోఓ సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బతుకు నిచ్చే అమ్మ మనందరినీ బతికించే అమ్మ బతుకమ్మ అన్ని పేర్కొన్నారు.తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే అతిపెదనద పూల పండుగ బతుకమ్మ పండుగని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎంహెచ్ఓ అనురాధ,శానిటేషన్ సూపర్‌వైజర్ గోవింద్ రెడ్డి, జవాన్,రమేష్ ,సూపర్‌వైజర్లు గణేష్, శ్రీనివాస్, అక్షయ్, మ్యూజిజ్,శ్రీనివాస్,నర్సింగ్,సుభాష్,కృష్ణా రెడ్డి,దినేష్,సురేందర్,సందీప్ రెడ్డి,పాల్గొన్నారు.